విశాలాంధ్ర గోదావరి జిల్లా
ఏలూరు, పశ్చిమగోదావరి

16న బంద్ విజయవంతం చేయండి

సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య

విశాలాంధ్ర- ఏలూరు: ఈనెల 16న దేశవ్యాప్తంగా జరిగే గ్రామీణ, కార్మిక బంద్‌ను విజయవంతం చేయాలని సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య మంగళవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతు శ్రమకు నేడు విలువ లేకుండా చేసాయని విమర్శించారు. వ్యవసాయంపై ఆధారపడిన కుటుంబాలు వ్యవసాయాన్ని వదిలి పొట్ట కోసం వివిధ ప్రాంతాలకు వలసలు వెళ్ళవలసినదుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలో వ్యవసాయంపై ఆధారపడిన వ్యవసాయ కూలి, కౌలు రైతు, చిన్న, మధ్యతరగతి రైతులకు ప్రభుత్వం ఎటువంటి సహాయాన్ని అందించడం లేదన్నారు. దొడ్డి దారిన వ్యవసాయ రంగాన్ని అదాని, అంబాని, తదితర కార్పొరేట్లకు కట్టబెట్టే కుట్రలు ప్రభుత్వం చేస్తున్నదన్నారు. అటవీ హక్కుల రక్షణ చట్టానికి సవరణలు చేసిందని దీని వలన గిరిజన భూములన్ని కార్పోరేట్ల వశ మవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. భారత సంయుక్త కిసాన్ మోర్చా, కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపుమేరకు ఈనెల 16న జరిగే దేశవ్యాప్త బంద్ లో గ్రామీణ ప్రాంత ప్రజలు, వ్యవసాయ కూలీ, కార్మికులు, పట్టణ ప్రాంతంలో కార్మిక వర్గాలు, సిపిఐ, ఏఐటీయూసీ, ఇతర ప్రజా సంఘాలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

సత్యనారాయణ, మల్లికార్జునుడు ఆశయాలను స్పూర్తిగా తీసుకోవాలి

విశాలాంధ్ర -ఏలూరు: ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు, ఏఐటీయూసీ నాయకులు మ్రాపు సత్య నారాయణ, వంకి నేని మల్లికార్జునుడు ఆశయాలను ఆదర్శాలను స్పూర్తిగా తీసుకొని ఏలూరు నగరంలో కార్మిక సంఘాల నిర్మాణానికి, సిపిఐ అభివృద్ధికి కార్యకర్తలు కృషి చేయాలని సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య, ఏఐటీయూసీ ఏలూరు జిల్లా ఉపాధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. ఏలూరు స్థానిక కొత్తపేట ఫ్రెండ్ సర్కిల్ సెంటర్ వద్ద ఏఐటీయూసీ ఏలూరు నగర సమితి ఆధ్వర్యంలో మంగళవారం ఎఐటియుసి నాయకులు మ్రాపు సత్యనారాయణ 22వ వర్ధంతి, వంకినేని మల్లికార్జునుడు 11వ వర్ధంతి మ్రాపు స్మారక స్తూపం వద్ద జరిగింది. ఈ కార్యక్రమానికి ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస్ డాంగే అధ్యక్షత వహించారు. మ్రాపు సత్యనారాయణ స్థూపానికి సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య, మల్లికార్జునుడు చిత్రపటానికి ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ మాజీ నాయకులు ఎస్ సంజీవరావు పూలమాలవేసి జోహార్లు అర్పించారు. మన్నవ కృష్ణచైతన్య ,ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మ్రాపు సత్యనారాయణ, వంకినేని మల్లికార్జునుడు ఆర్టీసీలో ఎంప్లాయిస్ యూనియన్ నాయకులుగా ఆర్టీసీ కార్మికులకు అనేక హక్కులను సాధించి పెట్టారన్నారు. ఏలూరు నగరంలో ఏఐటియుసి నిర్మాణానికి, సిపిఐ అభివృద్ధికి వారు ఇరువురు ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. అటువంటి పోరాట చరిత్ర కలిగిన నాయకుల ఆశయాలను నేటి కమ్యూనిస్టు, ఏఐటియుసి కార్యకర్తలు ఆదర్శంగా తీసుకొని ప్రజా సమస్యల పరిష్కారానికి కార్మిక సమస్యల పరిష్కారానికి క్రియాశీల పోరాటాలకు సిద్ధం కావాలని కృష్ణ చైతన్య వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. వర్ధంతి కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు రెడ్డి శ్రీనివాస డాంగే, ఎ. అప్పలరాజు, కడుపు కన్నయ్య, ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ఎస్. సంజీవరావు, ఎమ్మెస్ రావు తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి భజంత్రీ శ్రీనివాస్, ఏలూరు నగర డిప్యూటీ మేయర్ గుడిదేశి శ్రీనివాస్ ఏఐటీయూసీ, సిపిఐ నాయకులు, కార్యకర్తలు, చింతల సూర్యనారాయణ, పాల రామకృష్ణ, బట్టా మాణిక్యాలరావు, రెడ్డి నాగేశ్వరరావు, బి కనకదుర్గారావు, గేదెల నాగేశ్వరరావు, మ్రాపు తనయుడు జగదీష్, కొత్తల రాము, బుగ్గల ప్రభాకర్, తదితరులు మ్రాపు చిత్రపటానికి పుష్పాలను ఉంచి నివాళులర్పించారు.

16న గ్రామీణ సమ్మెను జయప్రదం చేయండి

విశాలాంధ్ర -భీమవరం: సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ఈ నెల 16వ తేదీన జరిగే గ్రామీణ సడక్ బంద్ జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు చెల్లబోయిన రంగారావు, ఎ.పి.రైతు సంఘం జిల్లా కార్యదర్శి వై.వి.ఆనంద్, ఎఐఎకెఎస్ రాష్ట్ర నాయకులు లంక కృష్ణమూర్తి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జక్కం శెట్టి సత్యనారాయణ పిలుపునిచ్చారు. ఈనెల 16వ తేదీన దేశ వ్యాపిత గ్రామీణ సమ్మెను జయప్రదం చేయాలని రైతు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగిన మోటర్ సైకిల్ యాత్రను మంగళవారం భీమవరంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జుత్తిగ నరసింహ మూర్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయడంలో విఫలమైందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కార్పోరేట్ శక్తులకు కట్టబెడుతున్నదని విమర్శించారు. గతంలో పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్‌లను అమల్లోకి తెచ్చి కార్మిక వర్గానికి తీవ్ర అన్యాయం చేసిందని నాయకులు దుయ్యబట్టారు. సిఐటీయు కార్యాలయం వద్ద ప్రారంభమైన యాత్ర పట్టణం మీదుగా తాడేరు, బేతపూడి, తుందుర్రు, మత్స్యపురి గ్రామాల మీదుగా వీరవాసరం మండలంలో సాగింది. కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఎం.లక్ష్మిపతి, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ నాయకులు దండు శ్రీనివాస్‌రాజు, కనుమూరి వెంకటపతి రాజు, సిఐటీయు నాయకులు ఎం.ఆంజ నేయులు, రైతు సంఘం నాయకులు నారాయణమూర్తి, రాము, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు శేషపు ఆసిరియా, బొబనపల్లి సూర్యచంద్రరావు, కార్మిక సంఘ నేతలు వరలక్ష్మి రాజు, అప్పన్న, దుగ్గిరాల శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

ఆర్.ఆర్.డి.ఎస్.ప్రభుత్వ కళాశాలలో చేపడుతున్న కార్యక్రమాలు ప్రశంసనీయం

విశాలాంధ్ర -భీమవరం: విద్యార్థు లకు ఉజ్వల భవిష్యత్తు అందించేలా ఆర్.ఆర్.డి.ఎస్.ప్రభుత్వ కళాశాలలో చేపడుతున్న కార్యక్ర మాలు ప్రశంసనీయమని జిల్లా ఉపాధి అధికారి సి.మధుభూషణ రావు అన్నారు. కేంద్ర శ్రామిక మంత్రిత్వ శాఖ అనుబంధ నేషనల్ కెరీర్ సంస్థ అధ్వర్యంలో మంగళవారం ఆర్.ఆర్.డి.ఎస్.

కళాశాలలో మెగా జాబ్ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాలలో ఓపెన్ డే ద్వారా ఇంటర్ విద్యార్థులకు అడ్మిషన్లు నిర్వహించి డిగ్రీలో వారికి ఇస్తున్న శిక్షణ అభినందనీయమన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ వి.కె.జె.ప్రసూన మాట్లాడుతూ తమ కళాశాలలో ఓపెన్ డే జరుగుతున్న రోజునే మెగా జాబ్ మేళా జరగడం ఆనందంగా ఉందన్నారు. విద్యార్థులను తమ కళాశాలలో ఆల్ రౌండ్ ప్రతిభతో తీర్చుదిద్దుతున్న తీరును ప్రిన్సిపాల్ వివరించారు. విద్యార్థులకు నియామక పత్రాలు అందచేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎస్.లక్ష్మి కాంతం, డాక్టర్ కాకుమాని శ్రీనివాసరావు, డాక్టర్ అరవింద్ స్వామి, డాక్టర్ పి.రాజశేఖర్, లైబ్రేరియన్ నరసింహారావు, పి.అమూల్యరావు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

హామీలు అమలు చేయాలి

విశాలాంధ్ర-ఏలూరు: రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల సమ్మె విరమణ సందర్భంగా కార్మిక సంఘాలకు ఇచ్చిన హామీలన్నింటికీ జీవోలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఏలూరు కార్పొరేషన్ కార్యాలయం వద్ద ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో ధర్నా చేసి అనంతరం ఏఐటియుసి నాయకులు, యూనియన్ నాయకులు అసిస్టెంట్ కమిషనర్‌కు వినతి పత్రాన్ని సమర్పించారు. ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర పిలుపులో భాగంగా ఈనెల 12,13 తేదీలలో కార్పొరేషన్‌లో పనిచేస్తున్న పబ్లిక్ హెల్త్ వర్కర్లు, ఇంజనీరింగ్ సెక్షన్, వాటర్ సప్లై, వాటర్ వర్క్స్ ఉద్యోగ సిబ్బంది నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరై మంగళవారం భోజన విరామ సమయంలో నగరపాలక సంస్థ కార్యాలయం ప్రధాన ద్వారం వద్ద ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏలూరు జిల్లా కార్యదర్శి భజంత్రీ శ్రీనివాసరావు, ఏఐటియుసి ఏలూరు ఏరియా అధ్యక్ష, కార్యదర్శులు కే కృష్ణమాచార్యులు, ఎ. అప్పలరాజు మాట్లాడుతూ సమ్మె సందర్భంగా మున్సిపల్ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను జీవోల రూపంలో తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రెగ్యులర్ ఉద్యోగ సిబ్బందికి బకాయిపడిన మూడు సంవత్సరాల సరెండర్ లీవ్‌ను తక్షణమే చెల్లించాలని కోరారు. రాష్ట్రంలో నగరపాలక సంస్థ, పురపాలక సంఘం, నగర పంచాయతీలలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగ సిబ్బందిని వారి సర్వీస్ ఆధారంగా రెగ్యులర్ చేయాలని, ఇంజనీరింగ్ విభాగంలో పనిచేస్తున్న వాటర్ వర్క్స్ ,వాటర్ సప్లై, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, స్ట్రీట్ లైటింగ్ లో పనిచేస్తున్న ఉద్యోగ సిబ్బందిని, స్కిల్డ్, సెమీ స్కిల్డ్ అన్ స్కిల్డ్ కేటగిరీలుగా గుర్తించి వారికి పెరిగిన వేతనాలు జీవోలు జారీ చేసి తక్షణమే అమలు చేయాలని ప్రభుత్వాన్ని, అధికారుల్ని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో ఏఐటియుసి ఏలూరు జిల్లా అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస డాంగే ,జిల్లా ఉపాధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు, యూనియన్ నాయకులు యలగాడ శివకుమార్, ఎస్ఎంఈ సుబ్బారావు, అంతరాజు లీల కుమార్, అంతరాజు కిరణ్, గేదెల నాగేశ్వరరావు, వంశీ నాగబాబు, నూకరాజు, అశోక్, మోజెస్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్ ఆర్ పేట సర్వీస్ రిజర్వాయర్-2 వద్ద : ది జోనల్ మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటియుసి)ఆధ్వర్యంలో ఏలూరు ఆర్ ఆర్ పేట సర్వీస్ రిజర్వాయర్-2 వద్ద ఉద్యోగ సిబ్బంది నల్ల రిబ్బనులు ధరించి నిరసన తెలిపారు ఏఐటీయూసీ కార్యకర్తలు మస్తరు టైంలో ఆందోళన చేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ ఏలూరు జిల్లా

ఉపాధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు, ది జోనల్ మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎ. అప్పలరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో నగరపాలక సంస్థ, పురపాలక సంఘం, నగర పంచాయతీలలో ఇంజనీరింగ్ విభాగంలో పని చేస్తున్న అవుట్సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగ సిబ్బందికి స్కిల్డ్ , సెమీస్కిల్డ్, అన్ స్కిల్డ్, పనిచేస్తున్న ఉద్యోగ సిబ్బందిని గుర్తించి వారికి వేతనాలు పెంచి తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కోశాధికారి బి నారాయణరావు, జాయింట్ సెక్రెటరీ డి.వెంకటేశ్వరరావు, యూనియన్ నాయకులు ఎస్ఎంవి సుబ్బారావు, డి. అప్పారావు, కందుల శ్రీనివాసు, తదితరులు పాల్గొన్నారు.

భీమవరంలో : మున్సిపల్ కార్మికుల సమ్మె విరమణ సందర్భంగా మంత్రివర్గ ఉపసంఘం, ఉన్నతాధికారులు ఇచ్చిన హామీలకు వెంటనే

జీవోలు ఇవ్వాలని ఏఐటియుసి జిల్లా కార్యవర్గ సభ్యులు చెల్లబోయిన రంగారావు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కిలారి మల్లేశ్వరరావు డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికుల అపరిష్కృత డిమాండ్లు నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ఎ.పి.మునిసిపల్ వర్కర్స్ యూనియన్ పిలుపులో భాగంగా మున్సిపల్ వర్కర్స్ మునిసిపల్ కార్యాలయం వద్ద మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 16వ తేదీన జరుగనున్న సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పెండింగులో ఉన్న సమస్యలు పరిష్కరించాలని, ఇంజనీరింగ్ విభాగంలో పనిసేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు పెంచాలని, క్లాప్ డ్రైవర్స్‌కు పిఎఫ్, ఇ.ఎస్.ఐ అమలు చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, 151 జిఓను అమలు చేయాలని, విధుల్లో మృతి చెందిన కార్మికుల వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని నాయకులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎఐటియుసి నాయకులు నాయకులు మామిశెట్టి లక్ష్మిపతి, బి.సత్యనారాయణ, నీలాపు శ్రీను, రెల్ల రాము, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

నరసాపురంలో: మున్సిపల్ కార్మికుల సమ్మె సందర్భంగా ప్రభుత్వం హామీ ఇచ్చిన డిమాండ్లను తక్షణం అమలు చేయాలని ఏఐటియుసి రాష్ట్ర

నాయకులు నెక్కంటి సుబ్బారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద ఏపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. నెక్కంటి సుబ్బారావు మాట్లాడుతూ మునిసిపల్ కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ సిబ్బందికి ఉద్యోగుల మాదిరిగా పి.ఆర్.సి, తాత్కాలిక భృతిని వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులకు చర్చల సందర్భంగా ఇచ్చిన హామీలు జీవో రూపంలో విడుదల చేయాలని కోరారు. కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ సిబ్బందిని క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో సిపిఐ పట్టణ కార్యదర్శి ఆరేటి మృత్యుంజయరావు, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి నెక్కంటి క్రాంతి కుమార్, ఏఐటీయూసీ నాయకులు సాన బోయిన ఫణి రాజు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు గుమ్మడి శ్రీనివాస్,పేదారి సుజాత కుమారి, సింగంపల్లి అమరావతి, తదితరులు పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెంలో : మునిసిపల్ కార్మికుల

సమస్యలపై ప్రభుత్వం వెంటనే దృష్టి సారించాలని సమ్మె విరమణ సందర్భంగా ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.సోమసుందర్ డిమాండ్ చేశారు. తాడేపల్లి గూడెం మునిసిపల్ కార్యాలయం వద్ద మంగళ వారం జరిగిన ధర్నాను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఏపీ మునిసిపల్ వర్కర్స్ యూనియన్ ఇచ్చిన రాష్ట్రవ్యాప్త పిలుపు మేరకు మునిసిపల్ కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా డి. సోమసుందర్ మాట్లాడుతూ ప్రభుత్వోద్యోగులకు పీఆర్సీ తాత్కాలిక భృతిని వెంటనే ప్రకటించాలని, మునిసిపల్ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ సిబ్బందికి కూడా దాన్ని వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ సంఘాలతో ప్రభుత్వం జరుపుతున్న చర్చల్లో మునిసిపల్ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ సిబ్బంది సమస్యలను దృష్టిలో ఉంచుకోవాలని కోరారు. ఫిబ్రవరి 16వ తేదీన జరగనున్న సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని కార్మికులకు విజ్ఞప్తి చేశారు.సీపీఐ జిల్లా కార్యవర్గసభ్యులు కళింగ లక్ష్మణరావు మాట్లాడుతూ ఇచ్చిన హామీలను అమలు చేయాలని మునిసిపల్ కార్మికులు తిరిగి రోడ్డు ఎక్కాల్సి రావడం బాధాకరమన్నారు. ప్రభుత్వం వెంటనే జీవోలు విడుదల చేయాలని కోరారు. మునిసిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి తాడికొండ శ్రీనివాసరావు మాట్లాడుతూ కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ సిబ్బందిని పర్మనెంట్ చేయాలని కోరారు. కార్యక్రమానికి మునిసిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కొడమంచిలి చంద్రరావు, ఎం.కాటమరాజు, యు.నాగరాజు, అల్లం నరేంద్ర, ముత్యాల జగదీష్, రౌతు రాజేష్, శివశంకర్, బొబ్బిలి రామాంజనేయులు, కళింగ శ్రీను, ధనాల రవి, తాడికొండ ప్రవీణ్, రమణ, లక్కవరపు శ్రీను, రామకృష్ణ, అల్లం వీర వెంకటలక్ష్మి, విజయ, సావిత్రి, శారమ్మ, కోటమ్మ, తదితరులు నాయకత్వం వహించారు.

చింతలపూడిలో : చింతలపూడి మునిసిపల్ కార్యాలయం వద్ద కార్మికులు మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా వర్కింగ్

ప్రెసిడెంట్ తొర్లపాటి బాబు మాట్లాడుతూ సమ్మె విరమణ సందర్భంగా మంత్రివర్గ ఉప సంఘం ఉన్నతాధికారుల మున్సిపల్ కార్మిక నాయకుల సమక్షంలో ఒప్పుకున్నా వివిధ సమస్యలను మినిట్స్ ఇచ్చారు కానీ నెల రోజులు కావస్తున్నా వాటిని జీవోల రూపంలో విడుదల చేయలేదని వెంటనే ఒప్పుకున్న అన్ని డిమాండ్స్ ను జీవోల రూపంలో విడుదల చేయాలని జీవోలు ఇచ్చిన వాటిని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో వెలగాడి అనురాధ, శ్రీరామ్, వెంకటయ్య, శ్రీరామ్ కోటయ్య, మానుకొండ సర్వేశ్వరరావు, పొదిలి చిన్నయ్య, దాసరి సాయమ్మ, బొత్స రాజేష్, బొత్స మౌనిక, శ్రీరామ్, పార్వతి, ఈశ్వర్ గంధం రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-జంగారెడ్డిగూడెం : మున్సిపల్ కార్మికుల సమ్మె సమయంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) జిల్లా అధ్యక్షుడు కె.విఘ్నేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రెండో రోజు మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు.ప్రభుత్వం తమకు న్యాయం చేయాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు విఘ్నేష్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కార్మికులు చేసిన సమ్మె కారణంగా ప్రభుత్వం కొన్ని సమస్యలను పరిష్కరించడానికి అంగీకరించిందని, వాటికి ప్రభుత్వం జి. ఓ రూపంలో విడుదల చేస్తామని హామీ ఇచ్చి ఇప్పటివరకూ ప్రభుత్వం పట్టించుకోలేదని అన్నారు. అనంతరం మున్సిపల్ కార్యాలయ మేనేజర్ కే.వెంకట రమణ కు వినతి పత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ పట్టణ గౌరవ అధ్యక్షుడు జే.వి.రమణ రాజు, పారిశుధ్య విభాగం పట్టణ అధ్యక్షుడు కొత్తూరి నాగేశ్వరావు,కార్యదర్శి బొక్కా శ్రీనివాస్, రేలంగి నాగరాజు, సోమయదుల వీరప్రసాద్, యడ్లపల్లి ప్రసాద్,అల్లే శ్రీను, రేలంగి ప్రవీణ్,దోసూరి చంద్రయ్య, దూలపల్లి రాంబాబు,ఇంజనీరింగ్ విభాగం అధ్యక్షుడు కంతేటి వెంకటరావు, ప్రసాద్, బాలసుబ్రహ్మణ్యం, దోసూరి నాగరాజు, అప్పలస్వామి, వీర్రాజు. ఆంజనేయులు,కన్నయ్య, అయినాల ప్రసాద్, లక్ష్మణరావు పాల్గొన్నారు.

భారత్ బంద్ జయప్రదం చేయండి



విశాలాంధ్ర- ఉంగుటూరు : కార్మిక, రైతాంగ సమస్యలు పరిష్కారం కోసం ఈ నెల 16న జరుగుతున్న గ్రామీణ భారత్ బంద్ - పారిశ్రామిక సమ్మెను విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం జిల్లా కన్వీనర్ కొర్ని అప్పారావు కోరారు.గ్రామీణ భారత్ బంద్ విజయవంతం చేయాలని కోరుతూ కౌలు రైతుల సంఘం, రైతు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం కైకరంలో ప్రచారం నిర్వహించారు. గ్రామీణ భారత్ బంద్ సందర్భంగా 16వ తేదీన జరిగే నిరసన కార్యక్రమాలలో రైతులు, కార్మికులు, వ్యవసాయ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం గ్రామంలో వి కరపత్రాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వి.శ్రీరామ చంద్రమూర్తి,చిత్తా వెంకటేశ్వరరావు పలువురు రైతులు,కౌలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలి

విశాలాంధ్ర-ఏలూరు : ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలలో స్థానిక ప్రజాప్రతినిధులను భాగస్వాములను చేయాలని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ అధికారులకు సూచించారు. స్థానిక జిల్లా పరిషత్ సమావేశపు హాలులో మంగళవారం జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం జిల్లా పరిషత్ అధ్యక్షులు ఘంటా పద్మశ్రీ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్, ఉంగుటూరు శాసనసభ్యులు పుప్పాల శ్రీనివాసరావు (వాసు బాబు) పశ్చిమగోదావరి జిల్లా రెవిన్యూ అధికారి నారాయణ రెడ్డి, జిల్లా పరిషత్ సీఈఓ కె. సుబ్బారావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ మాట్లాడుతూ మండల పరిధిలో జరిగే పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలలో స్థానిక ఎంపిపి, జెడ్పిటిసి, సర్పంచి వంటి స్థానిక ప్రజాప్రతినిధులకు సమాచారం అందించాలన్నారు. జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ జిల్లాలో వివిధ అభివృద్ధి పథకాలకు సంబంధించి పూర్తి చేసిన పనుల బిల్లులను వెంటనే ఆన్లైన్ లో నమోదు చేయాలనీ అధికారులను ఆదేశించారు. సమావేశంలో జిల్లా పరిషత్ సీఈఓ కె. సుబ్బారావు, పశ్చిమ గోదావరి జిల్లా రెవిన్యూ అధికారి నారాయణ రెడ్డి, డి ఆర్ డి ఏ పీడీ విజయరాజు, గృహనిర్మాణ శాఖ పీడీ కె. రవికుమార్, వ్యవసాయశాఖాధికారి వై. రామకృష్ణ, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రనిధులు పాల్గొన్నారు.

గ్రామీణ బంద్ జయప్రదం చేయండి

విశాలాంధ్ర - వేలేరుపాడు : ఈనెల 16న చేపట్టనున్న గ్రామీణ బంద్, పారిశ్రామిక సమ్మెను జయప్రదం చేయాలని అఖిలపక్షం మండల ప్రజలకు విజ్ఞప్తి చేసింది. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సిఐటీయు జిల్లా కార్యదర్శి మడివి దుర్గారావు అధ్యక్షతన మంగళవారం సిపిఐ, సిపిఎం, కాంగ్రెస్, సిపిఐ ఎంఎల్ ప్రజాపంథ, గిరిజన సంఘాలు, ఏపీఎస్పి, ఏఐఎస్ఎఫ్ తదితర నాయకులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికులు పోరాడి సాధించుకున్న 44 చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్‌లుగా కుదించిందన్నారు. దీనివలన కార్మికులు ప్రశ్నించే హక్కు, సమ్మెలు, ధర్నాలు చేసే హక్కు లేకుండా యూనియన్లను ఇబ్బందులు పెట్టే పద్ధతులను కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తుందన్నారు. ఆయా సమస్యల పరిష్కారం కోసం జరుగుతున్న గ్రామీణ బంద్, పారిశ్రామిక సమ్మెలో మండల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఐ నాయకులు ఎండి మునీర్, కారం దారయ్య, బాడిశ రాము సిపిఎం నాయకులు ధర్ముల రమేష్, సిపిఐ ఎంల్ మాస్ లైన్ ప్రజా పంథా నాయకులు సోయం చంద్రరావు, కాంగ్రెస్ నాయకులు కొల్లూరి సత్యనారాయణ, సఫి, ఏపీఎస్పి నాయకులు వుకే ముత్యాలరావు, గిరిజన సంఘం నాయకులు మడకం ఏసు, ఏఐఎస్ఎఫ్ నాయకులు ఎర్ర మధు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐకి బాసటగా నిలవండి

పశ్చిమగోదావరి జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు

విశాలాంధ్ర -ఉండి: ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటాలు నిర్వహిస్తున్న సిపిఐ కి విరాళాలు ఇచ్చి అండగా ఉండాలని సిపిఐ పశ్చిమగోదావరి జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు పిలుపు నిచ్చారు. మండలంలోని మహదేవపట్నం, ఎస్ఆర్‌పి అగ్రహారం గ్రామాల్లో మంగళవారం ఇంటింటికి తిరిగి సిపిఐ నిధి సేకరణ చేశారు. ఈ సందర్భంగా కోనాల భీమారావు మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సిపిఐ అలుపెరుగని పోరాటాలు చేస్తుందన్నారు. పోరాటాలు, ప్రజా ఉద్యమాలను అణచివేసేందుకు పాలకులు అక్రమ అరెస్టులు, గృహనిర్బంధాలకు గురి చేస్తూ ప్రశ్నించే ప్రతిపక్షాల పట్ల నిరంకుశంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. సీపీఐ చేస్తున్న పోరాటాలకు అండగా నిలిచి విరాళాలు ఇచ్చి ఆర్థికంగా సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఉండి మండల కార్యదర్శి కలిశెట్టి వెంకటరావు, జిల్లా సమితి సభ్యులు కోన గొల్లయ్య, సనపల శ్రీనివాస్, పార్టీ నాయకులు మర్రి కోటయ్య, ఇళ్ళ శ్రీనివాస్, కుమారగిరి బాబి, మర్రే ప్రసాద్, ఒంటెద్దు వెంకన్న,నేర్లగంటి పోశయ్య, పతివాడ గణపతి, లంకా సీతమ్మ,తుపాకుల సాయి తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌టియు జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర-కాళ్ళ: రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం(ఎస్టీయు) పశ్చిమగోదావరి జిల్లా 77వ కౌన్సిల్ సమావేశాల సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు ఎస్‌టీయు రాష్ట్ర అధ్యక్షులు ఎల్.సాయి శ్రీనివాస్ తెలియజేశారు. రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులుగా గుత్తుల శ్రీనివాస్, కార్యదర్శిగా పెనుమత్స సాయి వర్మ, ఉపాధ్యాయ వాణి కన్వీనర్‌గా మోహన్ బాబును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని ఆయన తెలియజేసారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు అందాల్సిన ఆర్థిక బకాయిలు, పీఎఫ్ రుణాలు, ఏపీజీఎల్ రుణాలు, సరెం డర్ లీవ్స్,మెడికల్ రీయింబర్స్ మెంట్ బిల్లులు, ఉద్యోగ విరమణ బెనిఫిట్స్ సకాలంలో చెల్లించేలా ప్రభుత్వంపై పోరాటాల ద్వారా ఒత్తిడి తీసుకురానున్నట్లు నూతన ప్రధాన కార్యదర్శులు గుత్తుల శ్రీనివాస్, పెన్మెత్స సాయి వర్మ చెప్పారు. జిల్లా అధ్యక్షులు గుత్తుల శ్రీనివాస్‌ను, పి.సాయివర్మ, మోహన్ బాబును ఈ సందర్భంగా అభినందించారు.

వన సంరక్షణ సమితి సభ్యులకు యాజమాన్యపు హక్కు కల్పించాలి

విశాలాంధ్ర-కామవరపుకోట: మండలంలోని వన సంరక్షణ సమితులు అటవీశాఖ అధికారులు నిర్లక్ష్యం, అవగాహన లోపంతో వన సంరక్షణ సమితుల నిర్వహణ విఫలమైనందున వన సంరక్షణ సమితి సభ్యులందరికీ ఒక్కొక్కరికి ఒక హెక్టార్ అటవీ భూమికి సమితి సభ్యులకు యాజమాన్య హక్కు కల్పించాలని సిపిఐ మండల కార్యదర్శి టీవీఎస్ రాజు మంగళవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బి కే యం యు, సిపిఐ ఆధ్వర్యంలో అప్పలరాజు గూడెం లాంటి గ్రామాల్లో ఉన్న వి ఎస్ ఎస్ లు మాత్రమే మంచి ఫలితాలు వస్తున్నాయని, అటవీ శాఖ అధికారుల ఒంటెద్దు పోకడలతో వన సంరక్షణ సమితుల సభ్యులతో పరస్పర అవగాహన లేక అటవీ శాఖ అధికారులు ఏకపక్ష నిర్ణయాలతో కొన్ని వన సంరక్షణ సమితిలలో ఆశించిన ఫలితాలు రాక సమితి సభ్యులు ఆందోళన చెందుతున్నారన్నారు. మండలంలో గల కొండ గూడెం, కామవరపుకోట, వీరి శెట్టి గూడెం, తడికలపూడి, రత్నగిరి నగర్, తదితర గ్రామాలకు చెందిన వన సంరక్షణ సమితి సభ్యులకు ఆ ప్రాంతంలో గల భూములను వన సంరక్షణ సమితి సభ్యులందరికీ ఒక్కొక్కరికి ఒక హెక్టారు భూమికి యాజమాన్య హక్కు కల్పించడం ద్వారా వన సంపద పెరగటంతో పాటు సమితి సభ్యులకు ఆర్థిక సహకారం అందుటం ద్వారా తమ కుటుంబ పోషణకు భరోసా ఉంటుందని టీవీఎస్ రాజు ఆశాభావం వ్యక్తం చేశారు.

దారయ్య నియామకం పట్ల హర్షం

విశాలాంధ్ర - బుట్టాయిగూడెం : ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు కారం దారయ్యను పోలవరం నియోజకవర్గ కార్యదర్శిగా నియమించి నందుకు సీపీఐ జిల్లా సమితి సభ్యులు ఉయికే చంద్రం, మండల సహాయ కార్యదర్శి మడకం దుర్గారావు, మహిళా సమాఖ్య నాయకులు గుండి నాగరత్నం, కొమరం గౌతమి, పార్టీ శ్రేణులు కుర్సం సూర్యచంద్రం, ఉయికే నాగేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. సోమవారం జంగారెడ్డిగూడెంలో పోలవరం నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో దారయ్య పనితీరును గుర్తించి నియోజకవర్గ కార్యదర్శిగా నియమించడం హర్షించదగిన విషయమని వారు ఆనందాన్ని వ్యక్తం చేశారు.

కొయ్యలగూడెం మండల సమితి హర్షం : పోలవరం నియోజకవర్గ సీపీఐ కార్యదర్శిగా కారం దారయ్యను నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు కొయ్యలగూడెం మండల సిపిఐ కార్యదర్శి జమ్మి శ్రీనివాస రావు, మండల సహాయక కార్యదర్శి ఆంజనేయరాజు ఒక ప్రకటనలో తెలిపారు. కారం దారయ్య గిరిజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులుగా, ఏలూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుగా, బుట్టాయిగూడెం మండల కార్యదర్శిగా కొనసాగుతున్నారని ఆయనపై నమ్మకంతో రాష్ట్ర పార్టీ నాయకులు, జాతీయ పార్టీ నాయకులు, జిల్లా పార్టీ నాయకులు, ఆయనను పోలవరం నియోజకవర్గ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు జమ్మి శ్రీనివాసరావు తెలిపారు.

వేలేరుపాడులో: పోలవరం నియోజకవర్గ కార్యదర్శిగా కారం దారయ్య ఎన్నికవటంపట్ల వేలేరపాడు సిపిఐ మండల సమితి సభ్యులు వర్షం వ్యక్తం చేశారు. స్థానిక సిపిఐ కార్యాలయంలో రామవరం సర్పంచ్ పిట్టా ప్రసాద్ అధ్యక్షతన మండల కార్యవర్గ సమావేశం

జరిగింది. ఈ సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడుతూ మండలంలో అనేక పోరాటాలలో చురుకుగా పాల్గొని మండల కార్యదర్శి నుండి గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శిగా, ఎపిజిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు స్థాయికి ఎదగడం ఎంతో గర్వించదగ్గ విషయమన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర సమితి సభ్యులు ఎండి మునీర్, జిల్లా కార్యవర్గ సభ్యులు సన్నేపల్లి సాయిబాబు, మండల కార్యదర్శి బాడిశా రాము, జిల్లా కౌన్సిల్ సభ్యులు పిట్టా వీరయ్య, కురిమెళ్ళ వెంకటేశ్వరరావు, కరటం వెంకటేశ్వర్లు, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు యర్రా మధు, బధం నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రతిష్టాత్మకంగా జగనన్న ఆరోగ్య సురక్ష

విశాలాంధ్ర-టి.నరసాపురం : రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్షను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని వైద్యాధికారి డాక్టర్ ఆంజనేయులు తెలిపారు. వెలగపాడు పంచాయతీలోని వీరభద్రంవరం గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం మంగళవారం నిర్వహించబడింది. ఈ సందర్భంగా డాక్టర్ ఆంజనేయులు మాట్లాడుతూ వైద్య శిబిరంలో 393 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. జగనన్న ఆరోగ్య సురక్ష పేద ప్రజలకు వరం అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సిద్ధాంతం, నడిపూడి ఓపెన్ ఇసుక ర్యాంపులు పరిశీలించిన కలెక్టరు

విశాలాంధ్ర-భీమవరం: పెనుగొండ మండలం సిద్ధాంతంలో రెండు, నడిపూడిలో రెండు ఇసుక ర్యాంప్ లను సెబ్ అడిషనల్ ఎస్పీ ఏటివి రవికుమార్, ఆర్డీవో యం.అచ్యుత అంబరీష్, సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి మంగళవారం పరిశీలించారు. ఆచంట మండలం కోడేరు, కరుగోరుమిల్లి గ్రామాల్లో

రెండు ఇసుక ర్యాంపులను అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ రెండు మండలాలలో ఆరు ఇసుక త్రవ్వకాలు పున:ప్రారంభించుటకు పర్యావరణ అనుమతుల కోసం దరఖాస్తు చేసినట్టు తెలిపారు. ఇసుకు అక్రమ తవ్వకాలు, అక్రమ రవాణా జరుగుతున్నాయో లేదో అని క్షుణ్ణంగా పరిశీలించినట్టు ఆమె తెలిపారు. అక్రమ తవ్వకాలు జరిపేందుకు ఎటువంటి మిషనరీలు, యంత్రాలు లేవని స్వయంగా పరిశీలించడం జరిగిందని ఆమె వెల్లడించారు. ఈ ర్యాంప్‌ల వద్ద ఎటువంటి రవాణా, త్రవ్వకాలు జరగకుండా చూడాలని కట్టు దిట్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి ఆదేశించారు. జిల్లా కలెక్టరు వెంట ఎఎస్పి ఏటివి కుమార్, ఆర్డీవో యం.అచ్యుత అంబరీష్, జలవనరుల శాఖ యస్ఇ శ్యామ్ ప్రసాదు, కాలుష్య నియంత్రణ మండలి ఇఇ కె.వెంకటేశ్వరరావు, గోదావరి రివర్ కన్సర్వేటరు , ఇఇ ఆర్.కాశీ విశ్వేశ్వరరావు, ఇన్చార్జి తహాశీల్దార్లు వి.అన్నపూర్ణ, డి .సుగుణ సంధ్య, నీటిపారుదల, మైన్స్, కాలుష్య నియంత్రణ, రెవిన్యూ, పోలీసు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సచివాలయం ప్రారంభం

విశాలాంధ్ర-ఆచంట: మాజీ మంత్రి, జిల్లా పార్టీ అధ్యక్షులు ఆచంట నియోజకవర్గ శాసనసభ్యులు చెరుకువాడ శ్రీరంగ నాథ రాజు ఆధ్వర్యంలో బాలంవారి పాలెం గ్రామ సచివాలయం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్, కొత్తపేట నియోజకవర్గ శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి ,

శాసనమండలి సభ్యులు వంక రవీంద్రనాథ్ ముఖ్య అతిధులుగా విచ్చేసారు. ఈ కార్యక్రమంలో ఆచంట గ్రామ సర్పంచ్ కోటసరోజినీ వెంకటేశ్వరరావు, ఉపసర్పంచ్ అద్దాల పెద్దిరాజు, ఎంపీటీసీ బొక్క లీల సుబ్రహ్మణ్యం, వైసిపి ఆచంట గ్రామ అధ్యక్షులు పెచ్చేటి సత్యనారాయణ ,వార్డ్ మెంబర్లు, నాయకులు కార్యకర్తలు, ప్రజలు , ఈ వో పి ఆర్ డి మూర్తిబాబు, ఆచంట పంచాయతీ కార్యదర్శి నాగబాబు ,సచివాలయం సిబ్బంది, వాలంటీర్స్, తదితరులు పాల్గొన్నారు.

మహిళల ఆర్థిక సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర - కైకలూరు : పొదుపు సంఘాల మహిళలకు హామీ ఇచ్చి ఆసరా పథకం నాలుగు విడతల్లో చెల్లిస్తామని చెప్పి సంపూర్ణంగా అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌కే దక్కుతుందని కైకలూరు శాసన సభ్యులు దూలం నాగేశ్వరరావు పేర్కొన్నారు. కైకలూరులోని వైఎస్సార్ జగనన్న గ్రీన్ విలేజ్‌లో జరిగిన 4వ విడత వైఎస్సార్

ఆసరా విడుదల కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శాసన సభ్యులు దూలం నాగేశ్వరరావు, శాసన మండలి సభ్యులు జయమంగళ వెంకటరమణ కలసి పాల్గొని ముందుగా జ్యోతి ప్రకాశనం చేసి కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం 4వ విడతగా 1391 మంది లబ్ధిదారులకు 11.25 కోట్ల రూపాయల చెక్కును విడుదల చేసి పొదుపు సంఘాల అక్క చెల్లెమ్మలు నాయకులతో కలసి ముఖ్య మంత్రి చిత్ర పటమునకు కృతజ్ఞతగా పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అడవి వెంకట కృష్ణ మోహన్, జడ్పీటీసీ కూరెళ్ల బేబీ, ఏఎంసి చైర్మన్ చేబోయిన వీర్రాజు, సర్పంచ్ దానం మేరీ నవరత్న కుమారి, పొదుపు సంఘాల మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ

విశాలాంధ్ర- ఉంగుటూరు : రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థకు పెద్దపీట వేస్తుందని అక్కుపల్లి గోకవరం గ్రామ సర్పంచి మిద్దె సత్యవతి వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం ఉంగుటూరు మండలం అక్కుపల్లి గోకవరం యూపీ పాఠశాలలో 30మంది 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్ లను సర్పంచ్ అందజేశారు. వినయ విధేయతలతో పాటు క్రమ

శిక్షణతో ఉన్న విద్యార్థి కరుటూరి రాజు కిరణ్‌ను అభినందించారు. ప్రధానోపాధ్యాయుడు టి.ఆనందరావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని ముందడుగులు వేస్తే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చునని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు దేవదాసు విజయనిర్మల, కరుటూరి చిన్న రాజా, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అంబేద్కర్ స్టడీ సెంటర్ ప్రారంభం

విశాలాంధ్ర -భీమవరం టౌన్ : భారతదేశంలో నివసిస్తున్న బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం తన సర్వస్వాన్ని ధారపోసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని పలువురు వక్తలు తెలిపారు. మంగళవారం భీమవరం చిన్న పేట లోని రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి డాక్టర్ బి ఆర్

అంబేద్కర్ విగ్రహాన్ని, గొంతెనమ్మ గుడి ప్రాంగణంలో అంబేద్కర్ స్టడీ సెంటర్‌ను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి గా నిలిచిన నాయకుడని అన్నారు. కొత్తపల్లి విక్టర్ బాబు, నాయకులు గంటా సుందర్ కుమార్, ఏలేటి న్యూటన్, కోన జోసెఫ్ తదితరులు ప్రసంగించారు. అనంతరం వృద్ధులకు, పేద మహిళలకు,చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జక్రి, చిగురుపాటి రాజు, కొత్తపల్లి విక్టర్ బాబువీట జేమ్స్ నాయకులు , ఈది రవికుమార్, పిల్లి ముసలయ్య, గుంటి ప్రభు, కొనాల బన్ను, ఈది రాజశేఖర్, తాళ్లూరి రాజ్ కుమార్, చినపేట అంబేద్కర్ యూత్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ తీర్థం పుచ్చుకున్న వైసీపీ శ్రేణులు

విశాలాంధ్ర -భీమవరం: జగన్ ప్రభుత్వ అరాచక అవినీతి పాలనను చూసి ప్రజలతోపాటు వైసీపీ నాయకులు అసహ్యించుకుంటూ టిడిపిలో చేరు తున్నారని భీమవరం నియోజక వర్గంలో అభివృద్ధి శూన్యమని టిడిపి జిల్లా అధ్యక్షురాలు తోట సీతారామలక్ష్మి అన్నారు. వీరవాసరం మండల కమిటీ ఆధ్వర్యంలో వీరవాసరం మండలంలోని 50 వైసీపీ కుటుంబాలు మంగళవారం

తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో తోట సీతారామలక్ష్మి మాట్లాడుతూ తెదేపా, జనసేన ప్రతిపక్ష నాయకులపై అక్రమ కేసులు పెట్టడానికే వైసిపికి సమయం సరిపోయిందని త్వరలో రానున్నది తెదేపా జనసేనల ప్రభుత్వమన్నారు. టిడిపి రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారథి మాట్లాడుతూ ఎన్నికలకు సిద్ధమని సమావేశాలు పెడుతున్న జగన్ కి అభ్యర్థులు కరువయ్యారని జగన్ని ఇంటికి పంపడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి వేండ్ర శ్రీనివాస్, వీరవాసరం ఎంపీపీ వీరవల్లి దుర్గభవాని, మాజీ ఎంపీటీసీ రెడ్డి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

మండలాభివృద్ధే లక్ష్యం

విశాలాంధ్ర- కొయ్యలగూడెం : మండలాన్ని అభివృద్ధి చేయడమే ప్రధాన లక్ష్యమని కొయ్యలగూడెం మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు గంజిమల రామారావు పేర్కొన్నారు. మండలంలోని కన్నాపురం గ్రామంలో 7,50,000 లక్షల రూపాయల విలువ గల మండల పరిషత్ నిధులతో నూతనంగా నిర్మిస్తున్న సిసి రహదారులకు రామారావు భూమి పూజ చేసి పనులు ప్రారంభింపజేశారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ మండలంలో ఉన్న అన్ని గ్రామాలను అభివృద్ధి చేస్తామని, ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ ఉప్పల పద్మ, ఎంపీటీసీ సభ్యులు, వార్డ్ మెంబర్లు, వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆసరా నిధుల పంపిణీ

విశాలాంధ్ర - లింగపాలెం : లింగపాలెం మండలంలో నాల్గవ విడతగా ప్రభుత్వం మంజూరు చేసిన వైఎస్సార్ ఆసరా పథకంలో రూ. 13.78 కోట్లు మంగళవారం చెక్కులు పంపిణీ చేశారు. మండలంలో నాలుగు విడతలుగా రూ. 55.12

కోట్లును 1308 మహిళా సంఘాలలో ఉన్న 13 వేల 96 మంది సభ్యులకు అందించినట్టు వెలుగు పథకం అధికారులు తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన ఆసరా పంపిణీ కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో మహిళలు తరలివచ్చారు. కార్యక్రమంలో వెలుగు పథకం అధికారులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, స్థానిక నాయకులు, మండల స్థాయి అధికారులు హాజరయ్యారు. కార్యక్రమంలో ఆసరా పథకంపై పలువురు వివరించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జానకీరెడ్డి, వెలుగు పథకం ఎపీ రామోజీ, ఎపీఎం కమల, వెలుగు సంఘ మండల నాయకురాళ్ళు పాల్గొన్నారు. ఆసరా నిధులు పంపిణీ కార్యక్రమంలో వైసీపీ ఏలూరు పార్లమెంటు సమన్వయకర్త కారుమూరి సునీల్‌కుమార్ యాదవ్, చింతలపూడి నియోజకవర్గ సమన్వయకర్త కంభంపాటి విజయరాజు ముఖ్య అతిథులుగా పాల్గొని పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా వీరు వైసీపీ నుంచి పోటీ చేస్తున్న తమను ఎంపీగా, ఎమ్మెల్యేగా గెలిపించా లని కోరారు. కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో మహిళలు రావటంతో వీరికి తగిన వసతులు లేక ఇబ్బందులు పడ్డారు. కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే ఎలీజా హాజరవుతారని వెలుగు సిబ్బంది ప్రచారం చేశారు. ఈయన రాకపోవటంతో చర్చనీయాంశమైంది. దీనిపై పలువురు చర్చించుకున్నారు.

జిల్లా టీడీపీ వాణిజ్య విభాగం కార్యదర్శిగా అడుసుమిల్లి రాము

విశాలాంధ్ర-ముదినేపల్లి : ఏలూరు జిల్లా టిడిపి వాణిజ్య విభాగం కార్యదర్శిగా ముదినేపల్లి మండలం గురజ గ్రామానికి చెందిన అడుసుమిల్లి రామకృష్ణ (రాము) కు ఈ విభాగం జిల్లా అధ్యక్షులు కేకే బాబు నుండి నియామక పత్రాన్ని అందజేశారు.

ఈ మేరకు ఆటపాక టిడిపి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర విభాగ ఉపాధ్యక్షులు చలసాని జగన్మోహనరావు, నాయకులు పెనుమత్స వెంకటశ్వరాజు , చల్లగుళ్ళ శోభనాద్రి చౌదరి , పెనుమత్స త్రినాధరాజు , వీరబత్తిన సుధ , తదితరులు పాల్గొని అభినందించారు.

గోవిందరాజులు మృతి వైసీపీకి తీరనిలోటు

విశాలాంధ్ర - ముదినేపల్లి : వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకుడు , మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్, మాజీ సర్పంచ్ కరేటి గోవింద రాజులు అకస్మిక మృతి పార్టీకి తీరని లోటని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు పేర్కొన్నారు.

మండలంలోని బొమ్మినంపాడు సర్పంచ్‌గా పనిచేసిన గోవిందరాజులు వైసిపిలో క్రియాశీలకంగా పార్టీ అభివృద్ధికి కృషి చేశారు. నియోజక వర్గంలో బీసీ నాయకుడిగా సుపరిచితుడు. పాఠశాల విద్యా కమిటీ చైర్మన్‌గా విద్యాభివృద్ధికి కృషి చేశారు. వ్యవసాయ సలహా మండలి చైర్మన్ గా రైతులకు విశేష సేవలందించారు. ఇతనికి భార్య , ఇద్దరుకుమారులు ఉన్నారు. ఎమ్మెల్యే డిఎన్ఆర్ తోపాటు ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ , హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య, డిఎన్ఆర్ తనయులు వినయ్ కుమార్, శ్యామ్ కుమార్ , వైస్ ఎంపీపీలు చొపర్ల సునీత, రాచూరి రాధ, వైసిపి నాయకులు, కార్యకర్తలు నివాళులర్పించారు.

జేఈఈ మెయిన్స్‌లో ఉత్తమ ర్యాంకులు సాధించిన మాంటిస్సోరి స్కూల్ పూర్వ విద్యార్థులు

విశాలాంధ్ర-తణుకు : స్థానిక మాంటిసోరి స్కూలులో పదవ తరగతి వరకు చదివిన పూర్వ విద్యార్థిని విద్యార్థులు 2024 జే ఈ ఈ మెయిన్స్ నందు ఉత్తమ ర్యాంకులు సాధించారు. ఈ

సందర్భంగా స్కూల్ డైరెక్టర్ అనపర్తి ప్రకాష్ రావు ఉత్తమ ర్యాంకులు సాధించిన డి సోహన్ మహేంద్ర, ఎస్ సుప్రియ, జై మణికంఠ నిర్దేష్, డి భాను శ్రీ లలిత విద్యార్థిని విద్యార్థులను అభినందించారు. ఇంతటి ఘనవిజయాన్ని సాధించిన విద్యార్థులను అభినందిస్తూ ఇకముందు కూడా మాంటిస్సోరి విద్యార్థులు ఉత్తమ ర్యాంకర్లుగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు, అధ్యాపకులు ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థి విద్యార్థులను అభినందిస్తూ వారికి అభినందనలు తెలియజేశారు.

ప్రసాదరాజు మోసాల రాజు

విశాలాంధ్ర-మొగల్తూరు:ప్రభుత్వం దృష్టిలో ఛీఫ్ విప్ ప్రసాదరాజు అని, జిల్లా కేంద్రం, మెడికల్ కాలేజీ తరలించి, రూ 3,200 కోట్ల అభివృద్ధి అంటూ మోసం చేస్తూ, అబద్ధాలు చెప్పే ఎమ్మెల్యే ను మోసాల ప్రసాదరాజు అని ప్రజలు పిలుస్తున్నారని నరసాపురం మాజీ ఎమ్మెల్యే బందారు మాధవ నాయుడు అన్నారు. మండలంలో టీడీపీ

హయాంలో శంకుస్థాపన చేసిన కొత్తపాలెం వంతెన, మొగల్తూరు వెంప రోడ్డు ను మంగళవారం మాజీ ఎమ్మెల్యే బందారు పరిశీలించారు. నియోజకవర్గంలో అభివృద్ధి పనులు పేరుతో శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే ప్రసాదరాజు ప్రజలను మోసం చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే బందారు మాధవనాయుడు అన్నారు. 2018లో కొత్తపాలెం బేతపూడి వంతెన, మొగల్తూరు వెంప రోడ్డు పరిస్థితులను అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టిలో పెట్టి కొత్తపాలెం- కంసాలి బేతపూడిని అనుసంధానం చేస్తూ గొంతేరు డ్రెయిన్ పై వంతెన నిర్మాణానికి రూ .16.50కోట్లు, మొగల్తూరు వెంప రహదారి కి సి ఆర్ ఎఫ్ ఫండ్స్ రూ.12.64 కోట్లు కేటాయించి అప్పటి పంచాయతీరాజ్ మంత్రి లోకేష్ తో 2018 లో శంకుస్థాపన చేయించి, పనులు చేపట్టామని మాజీ ఎమ్మెల్యే బందారు మాధవ నాయుడు తెలిపారు.

ఎస్‌బిఐని అభివృద్ధి చేస్తే గ్రామాన్ని అభివృద్ధి చేస్తాం

విశాలాంధ్ర - గణపవరం: భారతీయ స్టేట్ బ్యాంకు పిప్పర శాఖను ప్రజలు అభివృద్ధి చేస్తే, బ్యాంకు గ్రామాన్ని అభివృద్ధి చేస్తుందని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ మేనేజర్ సిహెచ్ రంగాచార్యులు అన్నారు. మంగళవారం గణపవరం మండలం పిప్పర గ్రామంలో ఎస్ బి ఐ పిప్పర బ్రాంచ్ వద్ద అంగన్వాడీ కేంద్రం వద్ద సమావేశం నిర్వహించారు. గ్రామంలో ఉన్న సొంత భవనం కలిగిన అంగన్వాడికి ఎస్ బి ఐ



బ్యాంకు సి ఎస్ ఆర్ యాక్టివిటీస్ కింద లక్ష రూపాయలు వేయింతో టీవీ, వాటర్ ప్యూర్ ఫిల్టర్, ట్యాబ్ లతోపాటు అంగనవాడి భవనానికి రంగులు వేయించారు. అంగన్వాడి కేంద్రానికి సామాగ్రిని రీజినల్ మేనేజర్ రంగాచార్యులు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో చీఫ్ మేనేజర్ జి రాజు, హెచ్ ఆర్ మేనేజర్ సిహెచ్ శ్రీనివాస్, పిప్పర బ్రాంచ్ మేనేజర్ కె ప్రవీణ్ కుమార్,పిఓ పోలేశ్వరరావు, వైస్ ఎంపీపీ వీరమ్మ, ఇందుకూరు వెంకట నరసింహారాజు(ఐ వి రాజు) ఐసిడిఎస్ సూపర్వైజర్ సిహెచ్ దుర్గ భవాని అంగన్వాడీ కార్యకర్త బొంత అనిత తదితరులు పాల్గొన్నారు.

ప్రయాణాలలో భద్రతే ప్రాణాలకు భరోసా

విశాలాంధ్ర-పెనుగొండ: స్థానిక ఎస్వికెపి డాక్టర్ కేఎస్ రాజు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రాంగణంలో ఎన్ఎస్ఎస్, రవాణా శాఖ ఆధ్వర్యంలో రోడ్ సేఫ్టీ మాసోత్సవాల సందర్భంగా అవగాహన సదస్సును

ఏర్పాటు చేశారు.. ప్రిన్సిపాల్ డాక్టర్ వైవివి అప్పారావు అధ్యక్షత వహించి ప్రారంభ ప్రసంగం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయాణాలలో అధిక స్పీడు, అవగాహన లేని వాహన డ్రైవింగు లాంటివి ఉండకూడదని, సెల్ ఫోన్లు వాహనాన్ని నడుపుతున్నప్పుడు ఉపయోగించ కూడదని, జాగ్రత్తలు పాటించాలని విద్యార్థిని విద్యార్థులకు సూచించారు . విద్యార్థులంతా సురక్షిత ప్రయాణం చేయాలని కోరారు. ఈ సందర్భంగా సీనియర్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వై. సంజీవ్ కుమార్ మాట్లాడుతూ 35 సంవత్సరాలుగా రోడ్ సేఫ్టీ మాసోత్సవాలు జరుపుకుంటున్నామని ప్రతి ఒక్కరూ వారి వారి ప్రయాణాలలో జాగ్రత్తలు పాటించినట్లయితే ఇట్లాంటి మాస ఉత్సవాలు జరుపుకొన క్కరలేదని విద్యార్థిని విద్యార్థు లంతా ప్రయాణ సమయాలలో బహు జాగ్రత్తగా ప్రయాణం చేయాలని సూచించారు. ఈ సదస్సులో మోహన్ డ్రైవింగ్ స్కూల్ డైరెక్టర్ కంబాల మోహన్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులంతా హెల్మెట్ ధరించాలని, డ్రైవింగ్ స్కిల్స్ నేర్చుకుని డ్రైవ్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు టి.దివాకర్ ,ఆర్ఎన్. శ్రీనివాస్ పి. మీరయ్య, మహేష్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

జేఈఈ మెయిన్స్‌లో వంశీకృష్ణకు 99 పర్సంటైల్

విశాలాంధ్ర- ఉంగుటూరు : ఏలూరు జిల్లా భీమడోలు గ్రామానికి చెందిన కే వంశీకృష్ణ జేఈఈ లో 99.8081085 శాతం సాధించి టాపర్ గా నిలిచారు. భీమడోలు మానస ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి కె. వంశీకృష్ణ మంగళవారం వెలువడిన

జె.ఇ.ఇ. మెయిన్ పరీక్షల్లో 99.8081085 పర్సంటైల్ సాధించి పాఠశాల గౌరవాన్ని పెంచారని పాఠశాల కరస్పాండెంట్ యలమర్తి రవీంద్ర కుమార్ తెలిపారు. వంశీకృష్ణ తల్లితండ్రులు లైబ్రరియన్ కె శ్రీనివాస్, తల్లి పోలసానిపల్లి ఉపాధ్యాయ రాలుగా కె. తులసి గా పనిచేస్తున్నారు. పరీక్షలలో అత్యధిక పర్సంటైల్ సాధించిన వంశీకృష్ణను పాఠశాల యాజమాన్యంతో పాటు,అధికారులు, ప్రజా ప్రతినిధులు అభినందించారు.

నేడు ఉభయ గోదావరి జిల్లాల కాంగ్రెస్ సమావేశం

విశాలాంధ్ర-పెరవలి : ఉభయగోదావరి జిల్లాల కాంగ్రెస్ పార్టీ నాయకుల సమీక్ష సమావేశం రాజమండ్రి పేపర్ మిల్ గేటు వద్ద గల శ్రీసాయి కళ్యాణ మండపంలోబుధవారం నిర్వహించనున్నట్టు తూర్పు గోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు అరిగెల అరుణ కుమారి మంగళవారం విలేఖరులకు తెలిపారు. ఈసమావేశానికి ముఖ్య అతిథులుగా పార్లమెంటు

సభ్యులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్చార్జి మాణిక్యంఠాగూర్, కొప్పుల రాజు, ఏఐసీసీ సెక్రెటరీ మయ్యప్పన్, సిడబ్ల్యూసి సభ్యులు గిడుగు రుద్రరాజు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ కార్యనిర్వాహక అధ్యక్షురాలు ఉభయగోదావరి జిల్లాల పర్యవేక్షకులు సుంకర పద్మశ్రీ విచ్చేయనున్నట్టు తెలిపారు. జిల్లాలో ఉన్న నగర, పట్టణ, మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు, యూత్ కాంగ్రెస్ ఎన్ ఎస్ యు.ఐ మహిళా విభాగం ఎస్సీ విభాగం, కిసాన్ విభాగం, అసంఘటిత కార్మికుల విభాగం, వివిధ కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థల అధ్యక్షులు హాజరు కావాలని ఆమె పిలుపునిచ్చారు.

పేదలందరికీ కార్పొరేట్ వైద్యం

విశాలాంధ్ర- తాళ్ళపూడి : ప్రజలందరి ఆరోగ్య పరిస్థితి మెరుగ్గా ఉండాలనే ఆలోచనతో పేదలందరికి కార్పొరేట్ వైద్యం అందించాలని జగనన్న సురక్ష కార్యక్రమాన్ని రెండవ సారి కూడా అమలు చేస్తున్నామని మండల వైకాపా అధ్యక్షులు కాకర్ల వెంకటేశ్వరరావు తెలిపారు. పోచవరం సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన సురక్ష వైద్య శిబిరాన్ని ప్రారంభించిన అనంతరం రోగులకు ఉచితంగా అందించే కిట్లను పంపిణీ చేశారు. స్థానిక వైకాపా నాయకులు, సొసైటీ అధ్యక్షులు మద్దుకూరి దొర బాబు, తదితరులు పాల్గొన్నారు. జనరల్ విభగ విభాగలతో పాటు వివిధ ప్రత్యేక విభాగాలు ఈ.ఎం.టి, ఆర్థో, ఈ.సి.జి లతో సహా వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్య క్రమానికి డా.హారిక గుప్తా, డా.భవాని, బి.సాయి శ్రీనివాస్, కె.వి బాల సుబ్రహ్మణ్యం వైద్య సేవలు అందించారు.

గాన కోకిల సరోజిని నాయుడు జయంతి

విశాలాంధ్ర - తాళ్ళపూడి : రాగోలపల్లి ప్రాథమిక పాఠశాలలో మంగళవారం భారత గాన కోకిల నైటింగేల్ ఆఫ్ ఇండియా సరోజిని నాయుడు జయంతి నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు దున్న దుర్గారావు, విద్యార్థులు సరోజిని చిత్ర పటం వద్ద ఆమెకు నివాళు లర్పించారు. ప్రధానోపాధ్యాయుడు దున్నా దుర్గారావు ఆమె జీవిత విశేషాలను, గొప్ప తనాన్ని విద్యార్థులకు వివరించారు.

జేఈఈ మెయిన్స్‌లో ప్రతిభ చూపిన ఏలేశ్వరం విద్యార్థి

విశాలాంధ్ర - ఏలేశ్వరం : కేంద్ర ప్రభుత్వం మంగళవారం ప్రకటించిన జేఈఈ మెయిన్స్ ప్రవేశ పరీక్షలో ఏలేశ్వరం విద్యార్థి విశేష ప్రతిభ కనబరిచాడు. ఏలేశ్వరంకు చెందిన ప్రగళ్ళపాటీ కామేష్, అనురాధల కుమారుడు ప్రగళ్లపాటి సాయి మోహిత్ ఆల్ ఇండియా స్థాయిలో 99.99 మార్కులు సాధించి విజయకేతనం ఎగురవేశాడు. ముంబై ఐఐటీలో కంప్యూటర్ సైన్స్ చదవడమే తమ కుమారుడి లక్ష్యమని కామేష్ తెలిపారు. మోహిత్ చిన్న తనం నుండి విద్యలో ముందుండే వాడని, దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులతో పోటీపడి జేఈఈలో

ప్రతిభ కనపరచడం హర్షనీయమని స్నేహితులు, కుటుంబసభ్యులు, బంధువులు అభినందించారు.

కార్తికేయ హాస్పిటల్ ఉచిత మెగా వైద్య శిబిరం

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండలం నీలాద్రి రావు పేట గ్రామ సమీపంలో జగ్గంపేట శివారు కార్తికేయ హాస్పిటల్ వారిచే సీఈవో కూళ్ల వెంకటరమణ ఆధ్వర్యంలో డాక్టర్ కూళ్ల అవినాష్ అధ్యక్షతన ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు

చేశారు. ఈ మెగా క్యాంపులో ఉచిత ఓపి, బీపీ, షుగర్, ఈసీజీ పరీక్షలు చేసి, స్త్రీ మరియు ప్రసూతి విభాగము, జనరల్ మెడిసిన్, థైరాయిడ్, జ్వరం, డెంగ్యూ, టైఫాయిడ్, మలేరియా, కిడ్నీ, లివర్, ఎముకలు, కీళ్ళ వైద్య విభాగం, గుండె నరాల బలహీనత సంబంధిత వ్యాధులకు ఈ వైద్య శిబిరం నందు రోగులను పరీక్షించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట నియోజకవర్గంలో వివిధ గ్రామాల నుంచి సుమారు 200 మంది ప్రజలు వచ్చి పరీక్షలు చేయించుకుని, ఉచితంగా మందులు తీసుకుని ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకున్నారు. ఉచిత మెడికల్ క్యాంపు పెట్టి, ఉచితంగా పరీక్షలు చేసి ఉచితంగా మందులు ఇచ్చిన ఆసుపత్రి యాజమాన్యానికి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆశా రమ్య, డాక్టర్ శరత్ రెడ్డి, హాస్పిటల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

కరాటేలో శ్రీ వాగ్దేవి విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - అమలాపురం : పవర్ కిక్ షోటోకాన్ కరాటే దు అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక అమలాపురం, దుడ్డువారి అగ్రహారం, షాదీఖానా ఫంక్షన్ హాలులో నాల్గవ ఏపి స్టేట్ ఇన్విటేషనల్ కరాటే ఛాంపియన్ షిప్-2024 అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించారు. ఈ పోటీలలో వివిధ

పాఠశాలల నుండి సుమారు వెయ్యమందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలలో పాల్గొన్న మొదటి సంవత్సరమే మంచి నైపుణ్యాన్ని ప్రదర్శించి, 23 మంది బంగారు పతకాలను, 12 మంది రజత పతకాలను, మరో ఇద్దరు కాంస్య పతకాలను మెట్ల రమణబాబు చేతుల మీదుగా తీసుకొని, వాగ్దేవి పాఠశాల పేరు ప్రఖ్యాతలను దశదిశలా వ్యాపింపజేశారు. పిల్లలకు ఇచ్చిన ప్రోత్సాహాన్ని, విద్యార్థులు కనబరచిన ప్రతిభను గుర్తించి, అసోసియేషన్వారు పాఠశాలకు రాష్ట్ర స్థాయిలో మూడవ స్థానాన్ని ప్రకటించారు. పాఠశాల ప్రాంగణంలో ఏర్పరచిన సమావేశంలో చక్కటి ప్రతిభను కనబరచి మంచి ఫలితాలను సాధించిన విద్యార్థులను డైరెక్టర్ పరసా భరత్గారు అభినందించి, పిల్లలకు శిక్షణను ఇచ్చిన డి సాయిబాబుని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా శ్రీరామచంద్రమూర్తి, ప్రధానోపాధ్యాయులు పి సుబ్రహ్మణ్యం మరియు తోటి ఉపాధ్యాయులు పాల్గొని బహుమతులను పొందిన విద్యార్థులను అభినందించారు.

పశు వైద్య శిబిరం

విశాలాంధ్ర- నిడదవోలు : రోటరీ క్లబ్ ఆఫ్ నిడదవోలు అధ్యక్షులు కీర్తి ఆంజనేయులు ఆధ్వర్యంలో తాళ్లపాలెం, సింగవరం, శెట్టిపేట గ్రామాల పాడి రైతుల ప్రయోజనం కొరకు, గోపవరం ప్యూపిల్స్ ట్రీ ,ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ వ్యవస్థాపకులు ఉప్పులూరి సరేష్ ఆర్థిక సహకారంతో తాళ్లపాలెం రైతు భరోసా కేంద్రం వద్ద ఉచిత మెగా పశు వైద్య శిబిరం నిర్వహించారు. పశువైద్య శిబిరాన్ని సర్పంచ్ యర్రా రామకృష్ణ ప్రారంభించగా కొవ్వూరు పశు వైద్య సంవర్థ శాఖ డిప్యూటీ డైరెక్టర్ జి.రాధాకృష్ణ, నిడదవోలు పశు వైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ వీ. ఋషి ప్రసాద్, డాక్టర్ ఎన్. మోహన్ రావు 171 పాడిపశువులకు వైద్యసేవలు అందించారు.ఈ పశువైద్య శిబిరంలో గాలి కుంటు వ్యాధి నివారణకు టీకాలు, నట్టల నివారణ మందులు,గర్భకోశ వ్యాధుల నివారణకు మందులు పంపిణి చేసి పశు ఆరోగ్య పరిరక్షణకు అవసరమైన సలహాలను పాడిరైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ నిడదవోలు అధ్యక్షులు కీర్తి ఆంజనేయులు అసిస్టెంట్ గవర్నర్ పోలదాసు శ్రీనివాసరావు, యామన గోపాల కృష్ణ కాళ్ళ రాంబాబు, గోన్నాబత్తుల రామారావు, గోపిరెడ్డి శ్రీనివాస్, గుంటుపల్లి శివ కుమర్,పొన్నా సుబ్రహ్మణ్యం,ఉప సర్పంచ్ గంధం నారయ్య రైతులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : ప్రజా సంక్షేమమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందని ప్రత్తిపాడు వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు అన్నారు. ప్రత్తిపాడు లయన్స్ క్లబ్‌లో మంగళవారం వలంటీర్లతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన

సమావేశంలో వరుపుల సుబ్బారావు మాట్లాడుతూ ప్రజల చెంతకు పాలన తీసుకువెళ్లడమే లక్ష్యంగా ప్రభుత్వం గ్రామ వలంటీర్, సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చిందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి పార్టీని మరింత బలోపేతం చెయ్యాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోళ్ల కాంతిసుధాకర్, జెడ్పీటీసీ బెహరా రాజరాజేశ్వరి దొరబాబు, లింగంపర్తి సొసైటీ చైర్మన్ వరుపుల సూరిబాబు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ రామిశెట్టి నాని, ఎంపీడీవో దేవిడ్ రాజ్, గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు, సొసైటీ చైర్మన్‌లు, గ్రామ పంచాయతీ కార్యదర్శిలు, సచివాలయ కన్వీనర్‌లు, గ్రామ వాలంటీర్లు, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జనం కోసం జనసేన

విశాలాంధ్ర - జగ్గంపేట : ఇంటికి దూరంగా ప్రజలకు దగ్గరగా జనం కోసం జనసేన కార్యక్రమం 798వ రోజు మంగళవారం మండలంలోని కాట్రావులపల్లి గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ

జగ్గంపేట నియోజకవర్గ ఇంచార్జి పాటంశెట్టి సూర్య చంద్ర, శ్రీదేవి ప్రతి ఇంటికి వెళ్లి రాష్ట్ర భవిష్యత్తు దృష్ట్యా పవన్ కళ్యాణ్‌ను ముఖ్యమంత్రి చేయాలని కోరారు. జనసేన పార్టీ గెలిచిన తర్వాత నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ, ఆదర్శం నియోజకవర్గం చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. వచ్చే ఎన్నికల్లో జనసేన పార్టీని గెలిపించాలని అభ్యర్థించారు.

లక్షకు పైగా పశువులకు చికిత్స చేసిన ఎస్ఎంఎఫ్ జి ఇండియా క్రెడిట్

విశాలాంధ్ర-ఏలూరు : భారతదేశంలోని ప్రముఖ ఎన్‌బీఎఫ్‌సీ లలో ఒకటైన ఎస్ఎంఎఫ్ జి ఇండియా క్రెడిట్ కో. లిమిటెడ్ (గతంలో ఫుల్లర్టన్ ఇండియా క్రెడిట్ కో. లిమిటెడ్), తమ 6వ పశు వికాస్ దే (పివిడి)ని నిర్వహించింది. దేశంలో ఒకే రోజు నిర్వహించిన అతి పెద్ద పశు సంరక్షణ శిబిరమిది. ఈ శిబిరాలను 14 రాష్ట్రాల్లోని 460 కి పైగా ప్రదేశాలలో ఏకకాలంలో నిర్వహించారు 1 లక్షకు పైగా పశువులకు అవసరమైన ఆరోగ్య సంరక్షణ సేవలను అందించారు. భారతదేశంలో, 8 కోట్ల కంటే ఎక్కువ కుటుంబాలు నేరుగా పాడి పరిశ్రమతో సంబంధం కలిగి ఉన్నాయి మరియు శ్రామిక శక్తిలో 70 శాతం కు మహిళలు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఈ మహిళల కృషిని స్మరించుకునేందుకు, 6వ పశు వికాస్ దినోత్సవాన్ని 'పాడిపరిశ్రమలో మహిళలు' నేపథ్యం తో వేడుక చేసుకున్నారు. ఈ కార్యక్రమం ఈ ఎస్ జీ ఫ్రేమ్‌వర్క్‌లోని 'సామాజిక' కోణాన్ని ప్రతిబింబిస్తుంది,

అభివృద్ధి పథంలో అనపర్తి

విశాలాంధ్ర - అనపర్తి : వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నియోజకవర్గంలో సిసి రోడ్లు, డ్రైనేజీలు,పైప్ లైన్లుతో పాటు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక టిటిడి కళ్యాణ మండపం వద్ద రూ.35.90 లక్షల



వ్యయంతో,ధరణికోట ప్రాంతంలో రూ.16.50 లక్షలు, పల్లీల రామాలయం వద్ద రూ.13.50 లక్షలు, చాకలి పేటలో రూ.7.50, సచివాలయం -3 పరిధిలో రూ.6.60 లక్షలు, బుల్లియ్య గారి తోటలో రూ.15.40 లక్షలు, ఎమ్మార్వో కార్యాలయం వద్ద రూ .14 లక్షల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్లు, డ్రైనేజీలు ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ప్రారంభించారు. స్థానిక మార్కెట్ ప్రాంతంలో ఫ్యూజ్ కాల్ ఆఫీస్ ప్రారంభించారు.అనంతరం స్థానిక బాపనమ్మ తల్లి ఉపాలయం ప్రాంతంలో రూ.2.21 కోట్ల వ్యయంతో నిర్మించిన పైపులైన్, త్రాగునీటి కొళాయిలు ఎమ్మెల్యే సత్తి ప్రారంభించారు.తదనంతరం కొప్పవరం లే అవుట్ వద్ద రూ.16.70 లక్షల వ్యయంతో నిర్మించే సిసి రోడ్, డ్రైనేజ్ కి ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్ సత్తి రామకృష్ణారెడ్డి (రాంబాబు), సర్పంచ్ వారా కుమారి, ఉప సర్పంచ్ చిర్ల వీర్రాఘవరెడ్డి, పలువురు ప్రజాప్రతినిధులు, వైసీపీ నేతలు పాల్గొన్నారు.

రాజకీయ పార్టీలు సహకరించాలి

విశాలాంధ్ర - కాకినాడ : రానున్న ఎన్నికలను సజావుగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించడంలో రాజకీయపార్టీలు సహకరించాలని కాకినాడ సిటీ నియోజకవర్గ ఈఆర్వో, నగరపాలక సంస్థ కమిషనర్ జె. వెంకటరావు కోరారు. స్థానిక కార్పొరేషన్ కార్యాలయంలో మంగళవారం సాయంత్రం ఓటర్ల ప్రత్యేక సంక్షిప్త సవరణ 2024 ప్రగతిపై రాజకీయపార్టీల ప్రతినిధుల సమావేశం జరిగింది. ఇప్పటి వరకు వచ్చిన దరఖాస్తులు-పరిష్కారాన్ని ఈఆర్వో వెంకటరావు రాజకీయపార్టీలకు వివరించారు. ఆయా పార్టీల నాయకులు వెలిబుచ్చిన సందేహాలను ఆయన నివృత్తిచేశారు. 80 ఏళ్ళుదాటిన వయోవృద్ధులు, దివ్యాంగులు, అంధులు పోలింగ్‌బూత్‌కు వెళ్ళి ఓటు వేసేందుకు వీలుగా కల్పించిన ప్రత్యేక సదుపాయాలపై సభ్యులు చర్చించారు. అనంతరం ఈఆర్వో మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో రావూరి వెంకటేశ్వరరావు(వైఎస్ఆర్‌సీపీ), తుమ్మల రమేష్ (టీడిపి), అప్పారావు(బిఎస్‌పి), ఏఈఆర్వోలు హరిదాసు, దొర, నాగశాస్త్రులు, సీతాపతిరావు, జాన్‌బాబు, మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.